W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

23-11-2025

## 2 కోట్ల స్థలానికి ఎసరు!

ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం వారి విరాళాలతో కొనుగోలు చేసిన కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఇద్దరు విశ్రాంత ఉద్యోగుల చర్యకు వ్యతిరేకంగా శనివారం ఖమ్మం ఆర్టీసీ డిపో ఎదుట ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఏపీఎస్ఆర్టీసీ ఎన్ఎంయూ యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు భారీ ఆందోళన చేపట్టారు.

10



# ఖమ్మంపై భట్టి మార్క్



## కాంగ్రెస్‌లో కొత్త టీమ్

- ఖమ్మంలో బీసీ వర్గానికి పగ్గాలు
- డీసీసీ అధ్యక్షుడిగా సత్యనారాయణ గౌడ్
- భద్రాద్రికి మహిళా అధ్యక్షురాలుగా తోట దేవి ప్రసన్న
- కొత్త అధ్యక్షులకు పలువురి అభినందనలు

11

ఖమ్మం బ్యూరో, మహా

కాంగ్రెస్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది! 2028 సార్వత్రిక ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని, పార్టీ అధిష్ఠానం రాష్ట్రంలోని 30 జిల్లాలకు కొత్త డీసీసీ అధ్యక్షులను నియమించడం ద్వారా సంచలనాత్మక సంస్థాగత ప్రక్షాళనకు తెరతీసింది. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ విడుదల చేసిన ఈ జాబితాలో, యువత, బీసీ వర్గాలు, మహిళలకు అసాధారణ ప్రాధాన్యం ఇవ్వడం కాంగ్రెస్ సరికొత్త వ్యూహాన్ని ప్రతిబింబిస్తోంది. ముఖ్యంగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సొంత జిల్లా అయిన ఖమ్మంపై ప్రత్యేక దృష్టి సారించిన అధిష్ఠానం, జిల్లా పగ్గాలను నూతి సత్యనారాయణ గౌడ్‌కు అప్పగించింది. బీసీ వర్గానికి చెందిన నమ్మకస్తుడైన నాయకుడిని నియమించడం ద్వారా, అంతర్గత వర్గాలను ఏకం చేసి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న అపారమైన తొమ్మిది అసెంబ్లీ స్థానాల బలాన్ని 2028 ఎన్నికల కోసం పటిష్ఠం చేయాలని పార్టీ గట్టి సంకల్పంతో ఉన్నట్లు ఈ నియామకాలు స్పష్టం చేస్తున్నాయి.

### డీసీసీ కొత్త సారథులకు మంత్రుల అభినందన

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డీసీసీ (జిల్లా కాంగ్రెస్ కమిటీ) అధ్యక్షుల నియామకంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. కొత్త అధ్యక్షులను వారు ప్రత్యేకంగా అభినందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా తోట దేవి ప్రసన్నను, ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా నూతి సత్యనారాయణను ఏఐసీసీ ప్రకటించింది. అలాగే ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షుడిగా దీపక్ చౌదరి నియమితులయ్యారు.

## పల్లెల్లో ఎలక్షన్ ఫీవర్ షురూ..!

- సర్పంచ్ రేసులో రిజర్వేషన్ రోస్టర్ కీలక మలుపు
- డిసెంబర్ 11 నుంచి మూడు విడతల్లో పోలింగ్
- నేటి రోస్టర్‌తో పాలిటిక్స్ టర్నింగ్ పాయింట్
- 26న నోటిఫికేషన్, కోడ్ అమలు
- మూడు దశల్లో పోలింగ్
- పార్టీలకు కీలకం కానున్న తొలి అడుగు



08

## బూటకపు ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే




07

బూటకపు ఎన్ కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలేనని వీటిపై న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. శాంతిచర్చలు జరిపే అవకాశం ఉన్న కేంద్ర ప్రభుత్వం అందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదని నిరాయుధులుగా దొరికిన మావోయిస్టులను పట్టుకొచ్చి కాల్చి చంపుతున్నారని ఆయన ఆరోపించారు.

# పేదవాడి ఇంటికల కలగానే మిగలనుందా?

## కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన (కరెంట్) విద్యుత్ అధికారులు కనికరం చూపడం లేదు

## ఇందిరమ్మ ఇల్లు వచ్చి 5 నెలలు పూర్తి అవుతున్న పిల్లర్ గొయ్యి తీసుకోవడానికి నోచుకోలేకపోతున్న ఇంటి యజమాని

**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ భాస్కర్ నగర్ ప్రాంతానికి చెందిన నిరుపేదలైనటువంటి రెండు కుటుంబాల ఆవేదన గుంజ ఆశ అనే మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దయతో ఇందిరమ్మ ఇల్లు లభించినది కానీ అట్టి ఇంటి నిర్మాణం పనులు చేపట్టేటందుకు పిల్లర్ గొయ్యికి అడ్డంగా ఉన్న కరెంటు స్తంభం గత 5 నెలలుగా విద్యుత్ అధికారులకు అడ్డంగా ఉన్న స్తంభాన్ని తీయించాలని వినతి పత్రం అందించి వేడుకున్న ఎటువంటి స్పందన చూపడం లేదు విద్యుత్ అధికారులంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న గుంజ ఆశ కుటుంబ సభ్యులు రెక్క ఆడితే కానీ డొక్కాడని ఆ కుటుంబ సభ్యులు ముగ్గురు పిల్లలతో అద్దె ఇంట్లో ఉంటూ అద్దె కట్టుకోలేక అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు త్వరగా ఇంటి నిర్మాణ పనులు చేపట్టకుంటే వచ్చినటువంటి ఇందిరమ్మ ఇల్లు మరలా వెనుతిరిగి పోతుందేమో అని భయపడుతున్న కుటుంబ సభ్యులు మరో కుటుంబ సభ్యుని ఆవేదన చింతల వెంకటరమణ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం సగం పూర్తి అయిన స్లాబ్ వేసుకునేటందుకు నోచుకోలేకపోతున్నామంటూ ఆవేదన చెందుతున్నారు విద్యుత్ తీగలు వారు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటి పైనుండి వెళ్లడం వల్ల స్లాబ్ వేయలేకపోతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పలుమార్లు విద్యుత్ తెలియజేసి వేడుకున్నప్పటికీ కనీసం వారిపై జాలి కూడా చూపడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దేవుడు కరుణించిన పూజారి వరం ఇవ్వకపోవడం అంటే ఇదేనేమో!! ఇకనైనా విద్యుత్ అధికారులు పేదవాడి ఇంటికల నిజం చేసేటందుకు వారికి సహకరించినట్లయితే ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందని స్థానికులు కోరుతున్నారు



### బుల్లెట్ వాహనాల మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగించి జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు



**ఖమ్మం సిటీ, మహా:** మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను తొలగించి, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి.. వింత శబ్దం, అగ్ని మంట వచ్చే వాటిని అమర్చి, రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడం, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతున్న నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు 20 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ. 1,000 జరిమానా విధించారమని తెలిపారు. ఇప్పటికే సుమారు1000 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకు తొలగించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్ఐ అప్పలనాయుడు పాల్గొన్నారు.

### నేడు ఎమ్మెల్యే పాయం పర్యటన విజయవంతం చెయ్యండి



**పినపాక, మహా:** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటన విజయవంతం చెయ్యాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం కోరారు.శనివారం ఆయన పినపాక లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పినపాక రైతు వేదికలో ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా ఆదివారం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం, అలాగే సీతంపేట గ్రామంలో సీ సీ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

### ఎమ్మెల్యే పర్యటన విజయవంతానికి వినతి

**మహా,పినపాక (కరకగూడెం):** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కరకగూడెం మండల పర్యటన విజయవంతం చెయ్యాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఆయన శనివారం కరకగూడెం లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కరకగూడెం తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించనున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరుకానున్నారని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని అన్నారు. మండల మహిళలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలన్నారు.





### మణుగూరులో అయ్యప్ప మాలదారుల పాదయాత్ర

**మణుగూరు, మహా:** శ్రీ అయ్యప్ప స్వామి శరణం శరణం అయ్యప్ప అంటూ మణుగూరు పట్టణం ప్రధాన రహదారి ఆధ్యాత్మికోత్సాహంతో మార్మోగిపోయింది. మణుగూరు మణికంఠ పీటంనుండి మార్తి శ్రీనివాసరావు గురుస్వామి, వేణు గురుస్వామి ఆధ్వర్యంలో 41 రోజుల కఠిన దీక్షను పూర్తిచేసుకున్న అయ్యప్ప మాలదారులు శనివారం శబరిమల అయ్యప్ప దర్శన యాత్రను ప్రారంభించారు. కాళీమాత ఆలయంలో ఇరుముడి కట్టుకొని భక్తిశ్రద్ధలతో పాదయాత్రగా బయలుదేరిన స్వాములు అశోక్ నగర్ సాయి బాబా ఆలయం వరకు చేరుకుని, అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం శబరి గిరికి బయలుదేరారు. పట్టణంలోని ప్రధాన మార్గాలపై ఆలాపనలతో, భజనలతో, శరణు ఘోషలతో యాత్ర సాగగా, స్థానిక ప్రజలు రహదారిపై నిలబడి స్వాములకు భక్తిశ్రద్ధలతో నమస్కారాలు పెట్టారు. ఈ పాదయాత్రలో ముఖ్యంగా పాల్గొన్నవారిలో మార్తి శ్రీనివాసరావు గురుస్వామి, వేణు గురుస్వామిలతో పీఠంలోని అయ్యప్ప మాలదారులు అయ్యప్ప సన్నిధానానికి తరలి వెళ్లారు.



### అంతర్జాతీయ ప్రమాణాలతో

# యంగ్ ఇండియా గురుకులం నిర్మాణం



## 200 యూనిట్ల ఉచిత విద్యుత్

**5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ రుణాలు మహిళలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటివరకు 27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు. పెట్రోల్ పంపు, సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీకి అద్దె బస్సుల ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు వంటి అనేక వ్యాపార అవకాశాలను మహిళా సంఘాలకు తమ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉంటే కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని తమ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. 53 లక్షల నిరుపేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ సరఫరా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు.**

**ఖమ్మం బ్యూరో, మహా:** అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలను నిర్మిస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖా మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, టీజీ ఎన్పీడీసీఎల్ ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి వైరాలో సుమారు 20 ఎకరాల స్థలంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణ పనులకు, వైరా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో 18 కోట్ల 46 లక్షలతో చేపట్టిన ఏడు 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు, 58 కోట్ల 50 లక్షలతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గేమ్ చేంజర్ గా యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం నిలుస్తుందని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీని ధీటుగా ఎదుర్కొనేలా మన విద్యార్థులను తయారు చేసేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలు నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి యంగ్ ఇండియా స్కూల్ కు 20 ఎకరాల ప్రాంగణంలో 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, సకల సదుపాయాలతో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన ఉండేలా, విద్యా బోధన చేసే స్టాఫ్, ఇతర సిబ్బంది క్వార్టర్స్ సైతం అక్కడే నిర్మిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాలలో ప్రోత్సాహం అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు. యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణానికి సంబంధించి 30 కోట్ల నిధులను కలెక్టర్ ఖాతాకు ఇప్పటికే విడుదల చేసామని, పనుల వేగం ఆధారంగా ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించుకొని బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో అనేక ధరలు పెరిగిన డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జిలను పెంచలేదని, పిల్లలు పోషకాహార లోపంతో అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారని, దీనిని గమనించిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచడం జరిగిందని అన్నారు.గురుకులాల్లో పిల్లలకు మంచి ఆహారం పెట్టాలని లక్ష్యంతో నిష్ణాతులైన వైద్యులచే కామన్ డైట్ మెనూ తయారు చేసి పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు.

గురుకులాలను జిల్లా ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ చిన్న, చిన్న సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. ప్రపంచానికి దశ, దిశ నిర్దేశించి స్థాయికి మన విద్యార్థులు ఎదిగేందుకు అవసరమైన ఏర్పాట్లను యంగ్ ఇండియా గురుకులాల్లో కల్పిస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని, మహిళలు కట్టుకునే విధంగా నాణ్యమైన చీరలు అందిస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం ఇందిరా క్రాంతి పథకం క్రింద వడ్డీ లేని రుణాలు అందించామని, గత టిఆర్ఎస్ హాయంలో వడ్డీ లేని రుణాలు పథకం నిర్వీర్యం చేసిందని తెలిపారు. వైరా నియోజకవర్గ పరిధిలో 52 వేల 19 కుటుంబాలు ఉచిత విద్యుత్ లబ్ది పొందాయని, ప్రజల తరపున 36 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మహిళలు ఎక్కడికైనా ప్రయాణం చేసేలా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. వైరా లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. వైరా రిజర్వాయర్ కాలువల లైనింగ్ పనులు జరుగుతున్నాయని, ఏ.టి.సి. ను సైతం మంజూరు చేసామని త్వరలోనే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. గిరిజన రైతుల కోసం ఇందిరా గిరి జల వికాసం క్రింద 5 వేల బోర్లను వేయడం జరిగిందని అన్నారు. టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖ పరిధిలో గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగినా ఎటువంటి కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో ఏడు 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు 18 కోట్ల 46 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో కూడా ఎటువంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి డైరెక్టర్ బొర్రా రాజశేఖర్, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకొబ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, డిసి హెచ్ఎస్ డా. రాజశేఖర్, డిఇఓ చైతన్య జైని, డిఐఇఓ రవిబాబు, వివిధ శాఖల అధికారులు, మహిళలు, ఏపీఎంలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.










## మహిళా రిజర్వేషన్లలో కఠిన నిబంధనలు

గ్రామీణ రాజకీయ చరిత్రలో పెద్ద మార్పు తెస్తూ, మహిళలకు సగం (50%) రిజర్వేషన్లు ఉండేలా చట్టం స్పష్టం చేసింది. రిజర్వేషన్ స్థానాలను కేటాయించడంలో కచ్చితంగా సగం స్థానాలు మహిళలకే ఇవ్వాలి. ఉదాహరణకు, 11 వార్డులు ఉన్న పంచాయతీలో కేవలం 5 స్థానాలు మాత్రమే మహిళలకు కేటాయిం చాలి (సగం వచ్చినా ఆరవ స్థానాన్ని పరిగణించరు). మహిళా రిజర్వేషన్లను పూర్తిగా నిష్పక్షపాతంగా కేటాయించడానికి చీటీ (లాటరీ) విధానాన్ని అనుసరించనున్నారు.

# తెలంగాణ గ్రామ రాజకీయం రొటేట్

## సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో కొత్త శకం!

## షెడ్యూల్డ్ ప్రాంతాలకు ప్రత్యేక నియమాలు

తెలంగాణలో ఉన్న అధిక సంఖ్యలో గల ఆదివాసీ ప్రాంతాలకు (షెడ్యూల్డ్ ఏరియాలకు) ప్రత్యేక చట్టాలు వర్తిస్తాయి. ఈ ప్రాంతాలలో సగం వార్డులు మాత్రమే కాకుండా, అన్ని సర్పంచ్ స్థానాలు ఎస్టీలకే రిజర్వ్ చేయబడతాయి. వంద శాతం తెగల జనాభా ఉన్న గ్రామాల్లో పూర్తిగా తెగలకు మాత్రమే హక్కు కల్పించేలా ఈ నియమాలు ఉన్నాయి. ఈ నిబంధనలు అటవీ ప్రాంతాల్లో తెగల ఆధిపత్యాన్ని, ప్రజాస్వామ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయి.

**గ్రామ పంచాయతీ ఎన్నికలకు కొత్త రూల్స్... మహిళా రిజర్వేషన్లలో కఠిన నిబంధనలు**

**గ్రామ పాలనలో సగం వాటా వారికే!... ఎస్సీ, బీసి, ఎస్టీ రిజర్వేషన్లకు సరికొత్త లెక్క**

**షెడ్యూల్డ్ ప్రాంతాలకు ప్రత్యేక హక్కు... అన్ని సర్పంచ్ స్థానాలు గిరిజనులకే!**

**జనాభా సర్వేలతో గ్రామీణ రాజకీయాల్లో భారీ కుదుపు**

**ఖమ్మం బ్యూరో , మహా:** తెలంగాణ గ్రామీణ రాజకీయాలను సమూలంగా మార్చేసే ఒక కీలక తీర్మానం రాష్ట్రంలో ప్రస్తుతం పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబరు 46, గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లకు కొత్త భాష్యం చెప్పింది. ముఖ్యంగా, రిజర్వేషన్లు యాభై శాతానికి మించకూడదన్న రాజ్యాంగపరమైన నిబంధనతో పాటు, రొటేషన్ విధానం అమలులోకి రావడంతో.. పాత నాయకత్వానికి ఈసారి ఎన్నికల్లో స్థానం దొరకడం గగనంగా మారింది. జనాభా సర్వేల ఆధారంగా ఖచ్చితమైన కేటాయింపులు, మహిళలకు తప్పనిసరిగా సగం రిజర్వేషన్లు, షెడ్యూల్డ్ ఏరియాల్లో తెగలకే పూర్తి హక్కులు వంటి అంశాలు గ్రామీణ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని రీడిజైన్ చేశాయి. ఏ గ్రామంలో ఎవరి రాజకీయ భవిష్యత్తు ఎలా ఉండబోతుందో నిర్ణయించే కీలక మలుపు ఇక్కడి నుంచే మొదలైంది

### సుప్రీంకోర్టు తీర్పుతో మారిన వ్యవస్థ

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో ఎస్టీ, ఎస్సీ, బీసీ వర్గాల రిజర్వేషన్లు మొత్తం యాభై శాతానికి మించకూడదన్న కఠిన నియమం అమలులోకి రావడంతో, పాత రిజర్వేషన్ల నిర్మాణాన్ని మార్చక తప్పని పరిస్థితి ప్రభుత్వానికి ఏర్పడింది. రిజర్వేషన్లు 50% దాటితే అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పులో పేర్కొన్న ముఖ్య అంశాలు తెలంగాణ రిజర్వేషన్లకు కొత్త ప్రమాణాలుగా మారాయి. గ్రామాల వెనుకబడిన స్థితి, వర్గాల నిష్పత్తి, సామాజిక-ఆర్థిక పరిస్థితులను పరిశీలించడానికి ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలనే ఆదేశం ప్రకారం, ఆ కమిషన్ నిర్వహించిన సర్వేయే ప్రస్తుత రిజర్వేషన్లకు పునాదిగా నిలిచింది. ప్రధానంగా

ఎస్టీ-ఎస్సీ-బీసీలను కలిపి రిజర్వేషన్లు 50% దాటకూడదు. దీంతో పాత జాబితాలు ఆటోమేటిక్‌గా చెల్లుబాటు కాకుండా పోయాయి. ఇక గ్రామాల వారీగా ఉన్న సామాజిక వర్గాల సంఖ్యకు అనుగుణంగానే రిజర్వేషన్లు కేటాయించడం తప్పనిసరి ఐనది.

### రొటేషన్ విధానం.. పాత నాయకత్వానికి పెద్ద కుదుపు

కొత్తగా అమలులోకి వచ్చిన రొటేషన్ విధానం పాత నాయకత్వానికి పెద్ద సవాలు విసురుతోంది. గత ఎన్నికల్లో ఏ వర్గానికి రిజర్వ్ అయిన స్థానాన్ని ఈసారి అదే వర్గానికి ఇవ్వకూడదన్న నిబంధన దీనికి కారణం. ఉదాహరణకు, గతంలో ఎస్టీకి రిజర్వ్ అయిన గ్రామం ఈసారి అన్-రిజర్వ్ లేదా వేరే వర్గానికి కేటాయించాల్సి ఉంటుంది. ఈ రొటేషన్ వల్ల గతంలో పనిచేసిన చాలామంది సర్పంచ్‌లు తమ సొంత గ్రామంలో తిరిగి పోటీ చేసే అవకాశాన్ని కోల్పోతున్నారు. మహిళా రిజర్వేషన్లలో కూడా ఈ కఠినమైన రొటేషన్ విధానం అమలులోకి వచ్చింది. అయితే, 2019లో ఎన్నికలు జరగని కొన్ని పంచాయతీలలో మాత్రం పాత రిజర్వేషనే కొనసాగుతుంది.

### రెండు రకాల సర్వేలతో రిజర్వేషన్ కేటాయింపు

రిజర్వేషన్ల కేటాయింపులో రెండు వేర్వేరు సర్వేల సమాచారాన్ని ఉపయోగించడం ఈ జీవోలోని అత్యంత ముఖ్యమైన అంశం. వార్డు మెంబర్ల రిజర్వేషన్ కోసం 2024 ఏడీపీసీ సర్వే జనాభా సమాచారాన్ని వాడుతున్నారు. కానీ, సర్పంచ్ స్థానం రిజర్వేషన్ కోసం ఎస్టీ, ఎస్సీలకు 2011 జనాభా లెక్కలను, బీసీలకు 2024 ఏడీపీసీ సర్వే నివేదికను ఆధారం చేసుకుంటున్నారు. ఈ వేర్వేరు ఆధారాల వల్ల చాలా గ్రామాల్లో ఊహించని రాజకీయ మార్పులు జరిగే అవకాశం ఉంది.

### ఖమ్మం జిల్లాపై ప్రభావం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక మండలాల్లో తెగల జనాభా శాతం అధికంగా ఉంది. దీంతో ఈ ప్రాంతాల్లో రిజర్వేషన్లలో భారీ మార్పులు రానున్నాయి. గతంలో బీసీ లేదా ఎస్సీ రిజర్వ్ స్థానాలుగా ఉన్న గ్రామాలు ఈసారి ఎస్టీలకు కేటాయించే అవకాశం ఉంది. ఈ మార్పుల కారణంగా చాలామంది ప్రస్తుత సర్పంచ్‌లు తిరిగి పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడనుంది. దీంతో పాత శక్తులు బలహీనపడి, కొత్త నాయకత్వం ఉద్భవించడానికి ఇది ఒక మంచి అవకాశంగా మారింది. ప్రతి గ్రామంలోనూ “ఈసారి మన గ్రామం ఏ వర్గానికి రిజర్వ్ అవుతుంది?” అనే చర్చ జోరుగా సాగుతోంది. కొత్త జీవోతో రాబోయే ఎన్నికలు తెలంగాణ పంచాయతీరాజ్ వ్యవస్థలో అత్యంత కీలకం కానున్నాయి. ఈ మార్పులు గ్రామీణ ప్రజాస్వామ్యంలో సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను బలోపేతం చేస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

## ఉపాధి హామి పనులను సద్వినియోగం చేసుకోవాలి



**కూసుమంచి, మహా:** కేంద్రప్రభుత్వం అందించే ఉపాధిహామి పథకాన్ని, పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జీళ్ళచెరువు పంచాయతీ కార్యదర్శి రాజేష్ ప్రజలను కోరారు. శనివారం జీళ్ళచెరువు పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ జరిగింది. వచ్చే ఏడాదికి కావాల్సిన పనులను గుర్తించి తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోనే అత్యధికంగా పనిదినాలు జీళ్ళచెరువు గ్రామ పంచాయతీకి వచ్చాయని, ఈ పనిదినాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, కూలీలందరు పనులకు రావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, ఐతగాని నాగేశ్వరరావు, అంబాల నాగేశ్వరరావు, గోపి లక్ష్మయ్య, టెక్నికల్ అసిస్టెంట్ నరేష్, మెట్ గోపి రజని సిబ్బంది, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 300 వార్డులకు రిజర్వేషన్ల ఖరారు



**నేలకొండపల్లి, మహా:** మండలం లోని 32 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 300 వార్డుల ను రిజర్వేషన్లను శనివారం అధికారులు ఖరారు చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో అఖిలపక్షం నాయకుల సమక్షంలో వార్డుల రిజర్వేషన్ లను లాటరీ పద్ధతిలో ఖరారు చేశారు. ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ ల పర్యవేక్షణలో మొత్తం 300 వార్డులకు గాను 36 ఎస్టీ, 64 ఎస్సీ, 54 బీసీ, 148 జనరల్ అభ్యర్థులకు ఖరారు చేశారు. వీటిలో 126 వార్డులను మహిళలకు రిజర్వ్ చేశారు. మండలం లోని 12 గ్రామ పంచాయతీలలో 7 వార్డులలో టై ద్వారా ఎంపిక చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ చేపట్టారు. ఎస్సీ, ఎస్టీ లకు గతంలో కేటాయించిన స్థానాలు యధాతదాంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు వున్నం బ్రహ్మయ్య, పసుమర్తి శ్రీనివాస్, వంగవీటి నాగేశ్వరరావు, వెంకన్న, బొడ్డు బొందయ్య, . కడియాల నరేష్, పాగర్తి సుధాకర్, కోటి సైదారెడ్డి, కె.వీ.రెడ్డి పాల్గొన్నారు.

## సొబ్బని వెంకటేశ్వర్లు మృతి బాధాకరం

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**జూలూరుపాడు, మహా:** మండల పరిధి కాకర్ల గ్రామానికి చెందిన సొబ్బని వెంకటేశ్వర్లు అకాల మృతి బాధాకరమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు అన్నారు. బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో చికిత్స పొందుతూ మరణించిన వెంకటేశ్వర్లు మృతదేహానికి కాకర్ల గ్రామంలో ఆయన శనివారం పూలమాల లేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు. సొబ్బని సూర్యం సిపిఐ పార్టీ లో నిబద్ధత కలిగిన నాయకుడని, అలాంటి వ్యక్తి తన కుమారుడ్ని కోల్పోవడం బాధాకరమని అన్నారు. అధైర్య పడవద్దని వెంకటేశ్వర్లు కుటుంబానికి అన్ని రకాలుగా పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, మండల సహాయ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, ఎల్లంకి మధు, సిరిపురం వెంకటేశ్వర్లు, గుడిమెట్ల సీతయ్య, చిమట ముత్తయ్య, బెజవాడ తదితరులు ఉన్నారు.

## నిర్దేశిత లక్ష్యం ప్రకారం చేప పిల్లలు విడుదల



**మధిర,మహా:** నిర్దేశిత లక్ష్యం ప్రకారం నీటి వనరులలో చేప పిల్లలను విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర నియోజకవర్గ పరిధిలో ఉన్న నీటి వనరులలో 77 లక్షల చేప పిల్లలు విడుదల చేయనున్నట్లు తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**బోనకల్,మహా:** మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి బోనకల్ లో కోటి 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇందిర మహిళా డెయిరీ ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా ఇంటికి అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిఆర్డిఓ సన్యాసయ్య, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలు



### పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, మహా:** డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కీలకమని మణుగూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మణుగూరు కిన్నెర కళ్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక, సామాజిక స్థిరత్వం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని, అందులో భాగంగా డ్వాక్రా మహిళలకు అందిస్తున్న ఇందిరమ్మ చీరలు ప్రభుత్వం మహిళల పట్ల చూపుతున్న గౌరవానికి నిదర్శనమ న్నారు. ప్రతి మహిళ అభివృద్ధి చెందితేనే కుటుంబం బలపడుతుందని అన్నారు. అలాగే పేదరిక నిర్మూలనలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. కార్యక్రమానికి సభ అధ్యక్షత శెట్టిపల్లి మౌనిక వహించగా కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డిఎల్ పిఓ సుధీర్, మండల ప్రత్యేక అధికారి, డిడబ్ల్యూఓ స్వర్ణలత, డిటీ రామారావు, ఎంపీఓ పల్నాటి వెంకటేశ్వర్లు, అడిషనల్ డి ఆర్ డి ఏ అధికారి, బందారి నీలేష్, జిల్లా డిఆర్డిఏ అధికారి నాగార్జున, జిల్లా సమాఖ్యాధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి సునీత పాల్గొన్నారు.

### పోట్రు పుష్పవతికి నివాళులర్పించిన

## మాజీ ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు, మహా:** మండల పరిధిలో యర్రబోయి నపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు పొట్రు ప్రవీణ్ పిన్ని పోట్రు పుష్పవతి శనివారం ఉదయం అనారోగ్యంతో పరమపదించారు.ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. వారి విషయాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శిం ఓచారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలెపు రామారావు,మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్,కాటమనేని వెంకటేశ్వర్లరావు, కాటేపల్లి రజనీకాంత్, మాజీ సర్పంచ్ లు మాజీ ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక బీఆర్ఎస్ నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల ప్రజల గుండె చప్పుడు సిపిఐ

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకట్రెడ్డి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

**బూర్గంపహాడ్ మహా:** పేదల ప్రజల గుండె చప్పుడు సిపిఐ అని, భారత గడ్డపై సిపిఐ 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న చరిత్ర ఒక సిపిఐ పార్టీకే సాధ్యమైన విషయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్కే సాబీర్ పాషాలు అన్నారు. భారత కమ్యూనిస్టు శతజయంతి ఉత్సవాలలో భాగంగా నవంబర్ 15 నుండి 25 వరకు తలపెట్టిన ప్రచారంలో భాగంగా శనివారం బూర్గంపాడు మండలంలోని మోరంపల్లి బంజర్కు చేరుకున్న బస్సు ప్రచార జాతకు సిపిఐ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా మోరంపల్లిబంజర్లో పార్టీ జెండాను సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం బస్సు ప్రచార జాతతో పాటు నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీగా సారపాక సెంటర్కు చేరుకున్నారు. సారపాక సెంటర్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వ వెంకటేశ్వరరావు అధ్యక్షతన బస్సు ప్రచార జాతలో భాగంగా సభ నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ కే సాబీర్ పాషాలు మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు స్వతంత్రం కోసం అనంతరం తెలంగాణ సాయుధ పోరాట వెట్టి చాకిరి విముక్తి కోసం బానిసత్వం నుండి భూస్వాములు రజాకర్ల నుండి ప్రజలను విముక్తి కల్పించి, పేద ప్రజలకు లక్షలాది





ఎకరాల భూములను పంచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నిరంతరం ప్రజా పోరాటాల్లో నిమగ్నమైన భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ప్రచార జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఖమ్మంలో డిసెంబర్ 26న 5లక్షల మందితో ముగింపు ఉత్సవాలలో పార్టీ శ్రేణులు శ్రేయోభిలాషులు అభిమానులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వా వెంకటేశ్వరరావు( లడ్డా) మాట్లాడుతూదేశంలో రాష్ట్రంలో మారుతున్న రాజకీయాల నేపథ్యంలో ఐదేళ్ల అధికారంలో లేకుంటే కానరకుండా పోయే పార్టీలు ప్రజల అధికారంలో ఉన్నప్పుడు కనీసం ప్రజలు అవసరాలను కూడా తీర్చలేని పార్టీల కన్నా ఈ రోజు వంట గ్యాస్ ధర పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగిన నిత్యవసరల ధరలు పెరిగిన ఎల్లప్పుడు కార్మిక వర్గానికి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసేది ఒక కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. మనకు అధికారం ఉన్న లేకున్నా ఈ దేశంలో ప్రజా సమస్యలపై కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజాక్షేత్రంలో ఈ భారత గడ్డపై వందేళ్ళ పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని అన్నారు. అనంతరం బైక్ ర్యాలీగా భద్రాచలం చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎలిసి నెల్లికంటి సత్యం, మహబూబాబాద్ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయసామిరెడ్డి, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరపాక అనిల్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాశిరెడ్డి మణికం ఠరెడ్డి, ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీ నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యా విశ్వనాథం, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు పేరాల శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వరరావు, వి మల్లికార్జున్, సిపిఐ మండల కార్యదర్శి సప్పం నాగేశ్వరరావు, అశ్వాపురం సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, నాయకులు అలవాల సీతారామిరెడ్డి, బర్ల వెంకటేశ్వర్లు, సిద్ధారపు సుబ్బారెడ్డి, ఎండి సాజిద్, పాండవుల బిక్షం, తోకల శ్రీను, మల్సూర్, సారెడ్డి గోవింద్, రాంబాబు, పేరం వెంకటేశ్వరరెడ్డి, వంకాయలపాటి నాగేశ్వరరావు, సోడే చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అవయవాల ఇన్ఫెక్షన్‌తో యువతి మృతి

## వరస మరణాలతో అంబేద్కర్ నగర్ కాలనీ విలవిల

## మరణాలపై ఆరా తీయని ప్రభుత్వ యంత్రాంగం

**సత్తుపల్లి,మహా:** మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన నక్క మోషే (లేటు ), నక్క సుజాత దంపతుల కుమార్తె నక్క బ్లెస్సి (18సం") అవయవాల ఇన్ఫెక్షన్ తో శుక్రవారం మృతి చెందింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తూ చలాకీగా ఉండే బ్లెస్సి వారం రోజుల క్రితం ఒక్కసారిగా అస్వస్థతకు గురై మలమూత్రాలు ఆగిపోవడంతో హుటాహుటిన బంధువుల సాయంతో పాలవంచలో వైద్యం నిర్వహించినట్లు తెలిపారు. బ్లెస్సి పరిస్థితి విషమించడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం యువతి మృతి చెందింది. ఈ ఘటన తెలుసుకున్న పలువురు అంబేద్కర్ నగర్ కాలనీలో ఇలాంటి మరణాలు సర్వసాధారణమైపోయాయని, కాలుష్యంలో బ్రతుకు తున్నాం కాపాడమని 35 రోజుల పాటు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించినప్పటికీ ప్రభుత్వం లో ఎటువంటి చలనం లేదని వాపోయారు. సింగరేణి శైలు బంకర్ వ్యర్థాల భారి నుండి పునరావాసం కోరుకున్న మాకు పునరావాసం





కల్పించకపోగా, కాలనీలో వరుస మరణాలకు కారణమైన వాయు, నీటి కాలుష్యాల తీవ్రతపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడం ఇబ్బందులకు గురి చేస్తుందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతకాలంగా పిన్న వయసుకు చెందిన యువతీ,యువకులు మృతి చెందడం పై కాలనీవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి కాలనీవాసులు త్రాగే నీరు, పీల్చే గాలి పై పరీక్షలు నిర్వహించి కాలుష్య తీవ్రతను అంచనా వేయాలని, కాలనీలో సంభవించే వరస మరణాలపై ఆరా తీయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# గుట్ట మల్లారం గ్రామంలో.. నూతన పంచాయతీ కార్యాలయ ప్రారంభం

## పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం - పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామంలో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన పంచాయతీ కార్యాలయ భవనాన్ని శనివారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకుని ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. గ్రామాల అభివృద్ధి తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామం ప్రగతి మార్గంలో నడిచేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. నూతన పంచాయతీ కార్యాలయాలు గ్రామ పరిపాలనను మరింత పారదర్శకంగా, సులభతరంగా మార్చి ప్రజలకు త్వరితగతిన సేవలు అందడానికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విధుల నిర్వహణాధికారి తాతారావు, డీటీ రామారావు, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ నాగజ్యోతి, ఏఈఓ లక్ష్మణరావు, దివేశ్యా నాయక్, ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనార్టీ ప్రధాన నాయకుడు రహీం పాషా, 14 టైర్



టిప్పర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బూటకపు ఎన్ కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే

- ప్రజాస్వామ్యపు గొంతు నులిమేస్తున్నారు
- సిపిఐ జిల్లా స్థాయి సమావేశంలో కూనంనేని
- చరిత్రలో నిలిచిపోయేలా శతాబ్ది ఉత్సవ ముగింపు సభ




**ఖమ్మం, మహా:** బూటకపు ఎన్ కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలేనని వీటిపై న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. శాంతిచర్చలు జరిపే అవకాశం ఉన్న కేంద్ర ప్రభుత్వం అందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదని నిరాయుధులుగా దొరికిన మావోయిస్టులను పట్టుకొచ్చి కాల్చి చంపుతున్నారని ఆయన ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కౌన్సిల్ ప్రజా సంఘాల సంయుక్త సమావేశం శనివారం -స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. కొండపర్తి గోవిందరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని -మాట్లాడుతూ కార్పొరేట్లకు ప్రకృతి సంపదను కట్టబెట్టే ప్రయత్నంలో భాగంగానే మావోయిస్టు పార్టీ నిర్మూలన శపథం చేశారని -ఆయన తెలిపారు. రాజ్యం పరిధిలో విచారణ జరిపే హక్కు ఉన్న జరపడం లేదని పట్టుకొచ్చి కాల్చి చంపుతున్నారని ఆయన తెలిపారు. మావోయిస్టులు ప్రజల కోసం పని చేస్తున్నారని ఈ దేశంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయన -తెలిపారు. మావోయిస్టు ఉద్యమాన్ని నిర్మూలించాలంటే మావోయిస్టులు ఏ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారో ఆ -సమస్యలను పరిష్కరించాలి తప్ప మావోయిస్టు పార్టీ నాయకులను కాల్చి చంపడం కాదని ఆయన తెలిపారు. దండకారుణ్యంతో పాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ఉన్న ప్రకృతి సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు మోడీ సర్కార్ యథాశక్తి ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు. మతం పేరుతో ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్న బిజెపి అదే సందర్భంలో సంపన్నులకు ఈ -దేశాన్ని తాకట్టుపెడుతుందన్నారు. కేవలం మతం పేరుతో ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం మరో పక్క ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రజలను సమీకరించి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు. చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దేశం మోడీ పాలనలో తిరోగమనం వైపు పయనిస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ -సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయేలా సభ

చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభను ఖమ్మంలో నిర్వహించనున్నట్లు సాంబశివరావు తెలిపారు. -డిసెంబర్ 26 నాటికి భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావించి 100 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా 40 దేశాల నుంచి ప్రతినిధులు సౌహార్ద సందేశాలు ఇచ్చేందుకు వస్తున్నారన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను సామ్రాజ్యవాద, భూస్వామ్య పెత్తందారి వర్గాలపై పోరాటం, సాధించిన హక్కులు, విజయాలను నేటి తరానికి తెలియజేప్పేందుకే రాష్ట్ర వ్యాప్తంగా జాతాలను నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహాసభల ఉద్యమ సందేశాన్ని ఇంటింటికి అందజేయడం జరుగుతుందన్నారు. ఖమ్మంలో జరిగే ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష లాది మందిని సమీకరించనున్నామని ఆయన తెలిపారు. చారిత్రిక సభ తర్వాత కమ్యూనిస్టు పార్టీ పురోగమనం తథ్యమని కూనంనేని స్పష్టం చేశారు.

# మహిళల అభ్యున్నతికోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



**దమ్మపేట, మహా:** మహిళా శక్తి స్వయం సహాయక సంఘాలకు శనివారం అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో యంపిడివో రవీంద్రారెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధులు గా ఎమ్మెల్యే హాజరయ్యారు. డిఆర్డిఏ పి.డి.నాగమణి చేతులమీదుగా ఆయన మహిళ లకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం మహిళ లను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా ముందుకు సాగిపోతున్నారని అన్నారు. మహిళలకు ఆత్మ స్థైర్యం పెంపొందించే అంశంలో మహిళ లందరూ చైతన్యవంతులు కావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏ సంక్షేమ పదకానికైనా మహిళల పేరునే ఎంచుకుంటారని ,ఇందిరమ్మ ఇళ్ళు , ఇందిరమ్మ చీరలు ,వంటి సంక్షేమ పధకాలు మరెన్నో అందించేది కేవలం కాంగ్రెస్ ఒక్కటేనంటూ గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి చిట్టిబాబు ,యుగందర్., పగడాల రాంబాబు ,మడకం రాజేష్ , యర్రా వసంతరావు ,గోపి శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎస్ అండ్ పిసి శిక్షణా తరగతులు

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** సింగరేణి వ్యాప్తంగా గల ఎస్ అండ్ పిసి జమేదార్లకు విడతల వారీగా నిర్వహించే పునశ్చరణ శిక్షణా తరగతులలో భాగంగా ఈనెల 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు కొత్తగూడెం ఎస్ అండ్ పిసి ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించిన 13వ జమేదార్ల పున:శ్చరణ శిక్షణా తరగతులు శనివారంతో విజయవంతంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రైనింగ్ అధికారి ఎండి.జాకీర్ హుస్సేన్ పాల్గొని ప్రసంగించారు. సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యమని మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. జమేదార్లు ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ గా కీలకపాత్ర పోషిస్తారని ఎస్ అండ్ పిసి ప్రధాన విధులలో సెక్యూరిటీ సిబ్బంది అందరూ డ్రెస్ డ్యూటీ హానర్ కోడ్ కఠినంగా పాటించేలా చూడాలని తెలిపారు. రోజువారి సెక్యూరిటీ సిబ్బంది విధులను మానిటరింగ్ చేస్తూ సరియైన రిపోర్టుపై అధికారులకు అందజేయాలని సెక్యూరిటీ గార్డులు అందరిలో సత్ప్రవర్తన పొందేలా చూడాలని నీతి నిజాయితీతో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శవంతంగా ఉండాలని తెలిపారు. జమేదారులు అందరిచే శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయానికి నిత్యవసరాలను వితరణ గావించారు. అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక కాబడిన బి.దేవారెడ్డి, పి.మొండయ్య, వై.శ్రీనివాస్ కు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.నారాయణరెడ్డి ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



# వృత్తి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** మహిళలు వృత్తి విద్య కోర్సులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అన్నారు. సింగరేణి కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో శనివారం సుజాత నగర్లో ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం (పర్సనల్) వెల్ఫేర్ జి.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ముఖ్య ఉద్దేశం ప్రభావిత



పరిసర ప్రాంత మహిళలు ఆర్థికముగా ఎదిగి ఉపాధి పొందాలని లక్ష్యంతో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దీనిని సక్రమంగా ఉపయోగించుకొని క్రమం తప్పకుండా హాజరై కోర్సు పూర్తి చేసి మంచి శిక్షణ పొంది వృద్ధిలోకి రావాలని కోరారు. ఇందులో భాగంగా సుజాతనగర్ మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతులను ప్రారంభించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్) కేసా నారాయణరావు, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, సేవా కొ ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, పద్మావతి పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# పల్లెల్లో ఎలక్షన్ ఫీవర్ షురూ!

## సర్పంచ్ రేసులో రిజర్వేషన్ రోస్టర్ కీలక మలుపు

- డిసెంబర్ 11 నుంచి మూడు విడతల్లో పోలింగ్
- నేటి రోస్టర్‌తో పాలిటిక్స్ టర్నింగ్ పాయింట్
- 26న నోటిఫికేషన్, కోడ్ అమలు
- మూడు దశల్లో పోలింగ్
- పార్టీలకు కీలకం కానున్న తొలి అడుగు



**ఖమ్మం బ్యూరో, మహా:** తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల సమయం దగ్గరపడటంతో పల్లెల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా చురుగ్గా మారింది. సర్పంచ్, వార్డు మెంబర్స్ ఎవరు అవుతారన్న ఆసక్తితో ప్రజలు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు అందరూ ఇప్పటికే రంగంలోకి దిగి తమ వ్యూహాలు మరియు ప్రణాళికలు మొదలుపెట్టేశారు. ఈ నెల 26న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుండగా, అదే రోజు నుంచి ఎన్నికల కోడ్ కూడా రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానుంది.

ముఖ్యంగా, నేడు (నవంబర్ 23 ) విడుదల కాబోతున్న రిజర్వేషన్ రోస్టర్ గ్రామాల్లో రాజకీయాలకు కీలకమైన టర్నింగ్ పాయింట్‌గా మారనుంది. మూడు విడతల్లో పోలింగ్ నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సన్నాహాలు పూర్తి చేయడంతో, ఈసారి ఎన్నికల సందడి మరింత పెరుగుతోంది. మొత్తం మీద, తెలంగాణ పల్లెల్లో మళ్లీ డెమోక్రసీ ఫెస్టివల్ మొదలుకాబోతోంది.

### గ్రామాల్లో పీక్స్‌కు చేరిన రాజకీయాలు

తెలంగాణ పల్లెల్లో ప్రస్తుతం ఎక్కడ చూసినా ఎలక్షన్ గురించిన చర్చలే. నాయకుల మీటింగ్స్, సపోర్టర్ల రౌండ్లు మొదలయ్యాయి. గ్రామాల్లో చిన్న చిన్న గ్రూపులు తయారవుతూ, ఎవరు బలమైన అభ్యర్థి, ఎవరు పోటీ చేస్తారు అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి.

### మూడు విడతల్లో ఎన్నికలు... అదే రోజు కౌంటింగ్

స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈసారి పోలింగ్‌ను మూడు వేర్వేరు విడతల్లో నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేసింది. డిసెంబర్ 11న ఫస్ట్ ఫేజ్, డిసెంబర్ 14న సెకండ్ ఫేజ్,డిసెంబర్ 17న థర్డ్ ఫేజ్ పోలింగ్ జరగనుంది. ప్రతి విడతలో పోలింగ్ ముగిసిన రోజే సాయంత్రానికి కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటిస్తారు. ఈ వేగవంతమైన ప్రక్రియ క్షేత్రస్థాయిలో ఉద్రిక్తత, గందరగోళాన్ని తగ్గిస్తుందని భావిస్తున్నారు.

### ఎన్నికల కోడ్ అమలు, స్క్వాడ్స్ సిద్ధం

ఈ నెల 26న నోటిఫికేషన్ విడుదల అవ్వగానే రాష్ట్రమంతా ఎన్నికల కోడ్‌లోకి వెళ్తుంది. దీని వల్ల పంచాయతీ అభివృద్ధి పనులు, కొత్త శంకుస్థాపనలు, ప్రభుత్వ కార్యక్రమాలు అన్నీ తాత్కాలికంగా ఆగిపోతాయి. గ్రామాల్లో మద్యం పంపిణీ, డబ్బు పంపిణీ లాంటి తప్పులు జరగకుండా నిరోధించడానికి ప్రత్యేక నిఘా బృందాలు (స్పెషల్ స్క్వాడ్స్) సిద్ధంగా ఉన్నాయి.

### గ్రామ రాజకీయాలకు టర్నింగ్ పాయింట్

ఈ ఎన్నికల్లో అత్యధిక ఫోకస్ నేడు విడుదల కాబోయే రిజర్వేషన్ రోస్టర్‌పైనే ఉంది. ఏ గ్రామం ఎస్సీ, ఎస్టీ, బీసీ లేదా జనరల్ కేటగిరీకి రిజర్వ్ అవుతుందనేది నేడు స్పష్టమవుతుంది. ఈ రోస్టర్ వల్ల చాలా గ్రామాల్లో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయే అవకాశం ఉంది. కొందరు బలమైన నాయకులు పోటీ చేయలేని పరిస్థితులు వస్తే, మరోవైపు కొత్త యువ నాయకులకు అవకాశం రావొచ్చు.

### సర్పంచ్ ఎన్నికలు.. పార్టీలకు కీలకం

రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, అసెంబ్లీ ఎన్నికలకు గ్రామస్థాయి ఫలితాలు ఒక స్పష్టమైన సూచనగా నిలుస్తాయి కనుక, రాజకీయ పార్టీలన్నీ ఈ పంచాయతీ ఎన్నికలను చాలా ముఖ్యమైనవిగా తీసుకుంటున్నాయి. అందుకే ప్రతి పార్టీ తమ వ్యూహాలను క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తోంది. అయితే, సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కంటే అభ్యర్థి వ్యక్తిత్వం, గ్రామంలో ఉన్న ప్రభావం, కుటుంబ బలం, కుల ప్రభావం, సామాజిక సేమ అన్నీ చాలా ముఖ్యమైనవి. అందుకే నాయకులు ప్రచారం ప్రారంభించే ముందు గ్రామ స్థాయిలో పక్కా అంచనాలు వేస్తున్నారు.

### ఉమ్మడి ఖమ్మం జిల్లా వారీగా ఎన్నికల పట్టిక

ఖమ్మం జిల్లాలో మొత్తం 20 మండలాలు ఉండగా, 571 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో 183 గ్రామాలు, రెండో విడతలో 196 గ్రామాలు, మూడో విడతలో 192 గ్రామాలకు పోలింగ్ జరగనుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 మండలాల్లో 471 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇక్కడ మొదటి విడతలో 159 గ్రామాలు, రెండో విడతలో 156 గ్రామాలు, మూడో విడతలో 156 గ్రామాలకు ఎన్నికలు జరుగుతాయి. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో, గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో జరుగుతాయి. ప్రతి దశలోనూ అభ్యర్థులు హెూరాహెూరీగా పోటీపడనున్నారు.

## టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియలను వేగవంతం చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** కారుణ్య నియమకాలు టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియలను వేగవంతం చేయాలని జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఆదేశించారు. శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయం నుండి ఆయన అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ జి.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులు, సిఎంపిఎఫ్, సిపిఆర్ఎంఎస్ యొక్క జీవన్ ప్రమాన్(డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్)రెన్యూవల్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణరావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## చెకుముకిలో శ్రీ రాగా స్కూల్ విద్యార్థుల టాలెంట్





**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని మేధర బస్తిలో గల శ్రీ రాగా హై స్కూల్ విద్యార్థులు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో అద్భుత ప్రతిభ చూపి ప్రైవేట్ స్కూల్స్ విభాగంలో ప్రథమ స్థానం సాధించారు. శనివారం భజన మందిర శ్రీ రామచంద్ర స్కూల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థుల ప్రతిభను నిర్వాహకులు అభినందించారు. ప్రథమ స్థానం పొందిన వారికి అతిథులు సర్టిఫికెట్స్ మెమంటోలు బహుకరించారు. ప్రథమ బహుమతి పొందిన శ్రీ రాగా ధ్యార్థులు హేమంత్ నాయక్, రేశ్వంత్, శేష సాయిలను పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కరస్పాండెంట్ మల్లారపు వర ప్రసాద్ మాట్లాడుతూ స్కూల్ లో చిన్నారులకు అన్ని పోటీ పరీక్షల్లో ప్రతిభను వెలికి తీసేవిధంగా ఆబ్జెక్టివ్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసి ట్రైనింగ్ ఇస్తూ ఉన్నామని దానికి నిదర్శనమే ఈ విజయమని అంటూ విజేతలను అభినందించారు. అనంతరం స్కూల్ డైరెక్టర్ ఎం.కవిత విజేతలకు స్వీట్స్ తినిపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు, సర్వేశ్వర రావు, రేష్మా, నౌషిన్, కవిత, రమేష్, రాజు, సురేష్, భువన, అనుష తదితరులు పాల్గొన్నారు.

## రహదారులతోనే అభివృద్ధి: మంత్రి తుమ్మల



**రఘునాథపాలెం, మహా:** రహదారులతోనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో మంచుకొండ నుండి శివాయిగూడెం వరకు రు. 3.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రివర్యులు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం తరపున పుట్టింటి సారే మాదిరి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి, చీర అందజేయాలని అన్నారు. పండుగలా గ్రామాల్లో చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పన ప్రభుత్వం బాధ్యత అని మంత్రి తెలిపారు. ప్రతి ఇల్లు శుభ్రంగా ఉన్నట్లే ప్రతి ఊరు శుభ్రంగా ఉండాలని అన్నారు. ఊరు శుభ్రంగా ఉంటేనే ప్రజారోగ్యం బాగుంటుందని మంత్రి తెలిపారు. చీడ పీడలు లేకుండా, కోతుల బెడద లేకుండా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి అన్నారు. పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మిషన్ భగీరథ ఇ ఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఎలక్ట్రిసిటీ డిఇ రామారావు, మండల తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి

# ఇక ఉద్యమాలే

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ




**ఖమ్మం సిటీ, మహా:** దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాబోయే కాలంలో ఉద్యమాలు విస్తృతం చేయనున్నట్లు టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ పేర్కొన్నారు. ఐజెయూ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఏనుగు వెం కటేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని డిపిఆర్సి భవన్‌లో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాం నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచించడం లేదన్నారు. అందుకే ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు తెలిపారు. మండలాల్లోనూ, నియోజకవర్గాల్లోనూ, జిల్లా కేంద్రంలోనూ ఏక కాలంలో ఆందోళనలు జరిపి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఖమ్మం నగరంలోని జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్లస్థలాన్ని వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని మండలం, డివిజన్ కేంద్రాల్లోనూ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలతో పాటు హెల్త్‌కార్డులు అందచేయాలన్నారు. పోరాట బాట పడితేనే ప్రభుత్వంలో కదలిక వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా యూనియన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మైసా పాపారావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఇంకా ఈ సమావేశంలో యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు నలజాల వెంకట్రావ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషన్, హెల్త్, సెమినార్ నిర్వహణ, సంక్షేమం, దాడుల నివారణా కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సాప్పినేని మురారి, ఎల్‌క్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షులు భూపాల్, కార్యదర్శి మహేందర్, నగర అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాసరావు, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, యూనియన్ నగర కార్యదర్శి జనార్దనాచారి, కోశాధికారి ఏలూరి వేణు, సీనియర్ జర్నలిస్టులు తాళ్లూరి మురళీకృష్ణ, మైహిద్దీన్, వేగినాటి మాధవరావు, పి.సత్యనారాయణ, శీలం శ్రీనివాస్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

**దాడుల నివారణ కమిటీ...**
టి.మురళీకృష్ణ కన్వీనర్‌గా, పి.నాగేశ్వరరావు, యోగి, శ్రీనివాస్, సురేష్, బాలరాజు, పప్పుల శ్రీను, శీలం శ్రీను సభ్యులుగా దాడుల నివారణ కమిటీ ఎన్నికైంది.

**హెల్త్ కమిటీ...**
వై.మాధవరావు కన్వీనర్‌గా, కె.సైదులు, సిహెచ్ శ్రీనివాస్, ఎన్.ఉపేందర్, గోపాల్, బాబూరావు, అరుణ్, నాగరాజు సభ్యులుగా హెల్త్ కమిటీ ఎన్నికైంది.

**సెమినార్ నిర్వహణా కమిటీ...**
ఎం.వేణుగోపాల్ కన్వీనర్‌గా ఎం.భూపాల్, ఏ.వెంకటేశ్వరరావు, మహేందర్, ఎస్‌కె మోహిద్దీన్, ఏలూరి వేణుగోపాల్, సత్యనారాయణ సభ్యులుగా సెమినార్ నిర్వహణా కమిటీ ఎన్నికైంది.

**వెల్ఫేర్ కమిటీ..**
సామినేని మురారి కన్వీనర్‌గా ఎన్.వెంకట్రావ్, నామా పురుషోత్తం, ఎన్.జనార్ధనాచారి, ఎం.పాపారావు సభ్యులుగా వెల్ఫేర్ కమిటీ ఎన్నికైంది.

## కొక్కిరేణి గ్రామస్తులతో తిరుమలయాపాలెం ఎస్ఐ జగదీష్



**తిరుమలయాపాలెం, మహా:** రానున్న ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తు చర్యలు చేపడుతున్నామని తిరుమలా యపాలెం ఎస్సై జగదీష్ అన్నారు. శనివారం తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి గ్రామాన్ని పోలీసులు సందర్శించారు. ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం వున్న నేపథ్యంలో గ్రామాల్లో పర్యటించి ఇరువర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి, ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెంచి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

## అన్న ప్రసాద వితరణ (భిక్ష )కార్యక్రమం



**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక అయ్యప్ప స్వామి సేవా ఆశ్రమం నందు శనివారం గురుస్వాముల ఆధ్వర్యంలో స్వాములందరికీ (భిక్ష )అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది . ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా శివన్ గురు స్వామి, భాస్కర్ గురు స్వామి వారి ఆశీస్సులతో ప్రతి శనివారం (భిక్ష కార్యక్రమం) అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ భిక్ష కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల అయ్యప్ప స్వాములు, దుర్గ భవానీలు ,శివ స్వాములు, భక్తులు అందరూ సుమారు 800 మంది (భిక్ష కార్యక్రమం )అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది అన్నారు.

## డ్వాక్రా రుణ వేధింపులతో మహిళల ఆవేదన



**మధిర, మహా:** ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలో డ్వాక్రా రుణాల పేరుతో జరుగుతున్న వేధింపులు చెలరేగుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాయన్నపేట గ్రామానికి చేరుకోగానే ఆళ్లపాడు, గోవిందపురం గ్రామాలకు చెందిన మహిళలు ఆయన కాన్వాయ్‌ను అడ్డుకుని తమ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు సమసమూహంగా చేరి వినతిపత్రం అందజేశారు. "మాకు 10 లక్షల రుణం మంజూరు చేశారు. కానీ ఇప్పుడు 15 లక్షలు కట్టాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నరన్నారు. వసూలు పేరుతో ఇంటి.. ఇంటికి వచ్చి బెదిరిస్తున్నారని ఆరోపించారు. మా మీద అధిక వడ్డీలను బలవంతంగా మోపుతున్నారు" అని మహిళలు భట్టి విక్రమార్కకు తెలియజేసారు.

## యస్.బి.ఐ.టి.లో ఘనంగా ముగిసిన ఫ్రెషర్స్ డే






**ఖమ్మం సిటీ, మహా:** పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య యస్.బి.ఐ.టి. నూతన విద్యార్థులను ఆహ్వానించింది. శనివారం కళాశాల ప్రాంగణంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ సి.యస్.ఈ., ఈ.సి.ఈ., ఈ. ఈ. ఈ. సీనియర్ విద్యార్థులు నిర్వహించిన వేడుకలు సందడిగా సాగాయి. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మనిషి జీవితంలో విద్యార్థి దశ ప్రాముఖ్యమైనదని, ఎదుగుదలను మరియు పతనాన్ని విద్యార్థి జీవితం నిర్ణయిస్తుందని వారు తెలిపారు. కావున విద్యార్థులు క్రమశిక్షణతో ఒక ప్రణాళిక కలిగి ఉండాలని సూచించారు. అటానమస్, న్యాక్ ఏ హోదాతో కళాశాలకు విచ్చేసిన విద్యార్థులకు తమ కళాశాల అన్ని విధాలా తోడుగా ఉంటుందని, ఆధునిక ల్యాబ్స్, లైబ్రరీ మరియు అనుభవం కలిగిన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని, విద్యార్థిగా అడుగు పెట్టిన ప్రతి ఒక్కరికి ప్లేస్మెంట్ వచ్చేలా కృషి చేస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. తల్లిదండ్రులు తమ పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రణాళికలు చేసామని, మొదటి సంవత్సరం నుండే కోడింగ్ మరియు ఆప్టిట్యూడ్ పై శిక్షణను అందిస్తున్నట్లు వారు తెలిపారు.

## సింగరేణి మనుగడే లక్ష్యం



**మణుగూరు, మహా:** సింగరేణి మనుగడ, కార్మికుల హక్కుల పరిరక్షణే ఏఐటీయూసీ ప్రధాన ధ్యేయమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య స్పష్టం చేశారు. మణుగూరు ఓసి%-%2 వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గేట్ మీటింగులో ఆయన ప్రసంగించారు. ప్రభుత్వ రాజకీయ జోక్యం వలన సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ, కష్టపడి ఉత్పత్తి తీస్తున్న కార్మికుల హక్కులు కాపాడమే కాకుండా సంస్థ అభివృద్ధికి కూడా ఏఐటీయూసీ అంకితభావంతో పని చేస్తుందని అన్నారు. సొంతింటి పథకం, పెర్క్స్ పై పన్ను, మెడికల్ బోర్డు పునరుద్ధరణ, మారుపేర్ల సమస్య, పెండింగ్ డిమాండ్ల పరిష్కారం విషయంలో యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం, యాజమాన్యం మధ్య జరిగిన స్ట్రక్చర్ సమావేశం వివరాలను కార్మికులకు తెలియజేశారు. బ్రాంచి సెక్రటరీ వై రామ్ గోపాల్ మాట్లాడుతూ కార్మిక హక్కులు పోరాట పంథాలోనే సాధ్యమవుతాయని, ఐక్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# 2 కోట్ల స్థలానికి ఎసరు!

## ఖమ్మం ఆర్టీసీ డిపో వద్ద ఉద్రిక్తత... యూనియన్ నేతల భారీ నిరసన



**ఖమ్మం, మహా:** ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం వారి విరాళాలతో కొనుగోలు చేసిన కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఇద్దరు విశ్రాంత ఉద్యోగుల చర్యకు వ్యతిరేకంగా శనివారం ఖమ్మం ఆర్టీసీ డిపో ఎదుట ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఏపీఎస్ఆర్టీసీ ఎన్ఎంయూ యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు భారీ ఆందోళన చేపట్టారు. ఇతర యూనియన్ నేతలు సైతం సంఘీభావంగా పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ అక్రమాన్ని తెలుసుకున్న ఎన్ఎంయూ నేతలు న్యాయపోరాటం చేస్తుండగానే, తాజాగా ఆ ఇద్దరు నాయకులు ఆ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించడంతో యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు అడ్డుకున్నారు. దీనికి నిరసనగా శనివారం డిపో ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. యూనియన్ రీజినల్ సెక్రటరీ ఆర్ వి వీరభద్రం, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పాండురంగారావు, మాజీ రీజినల్ సెక్రటరీ వీ చక్రధర్ రావు తదితరులు మాట్లాడుతూ... కార్మిక యూనియన్ ద్రోహులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అజయ్ కుమార్ తన బంధువు బుచ్చి రామారావు పేరుతో, కోర్టు వివాదాలు ఉండగా తన కూతురు హర్ష చౌదరి పేరుతో స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. అలాగే, యూనియన్ రీజినల్ కార్యదర్శిగా ఉండి ఎల్ ఆర్ కె రావు తన భార్య పేరుతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వెల్లడించారు. ఆర్టీసీ భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలంటే ఆర్టీసీ బిడ్డలందరు ముందుకు రావాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో ఆర్టీసీ ఎస్డబ్ల్యూఎఫ్, ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### అక్రమ రిజిస్ట్రేషన్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, 2002 సంవత్సరంలో కార్మికులకు అండగా ఉండేందుకు గాను ఖమ్మం డిపో ఎదుట 350 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి యూనియన్ ఆఫీసు భవనాన్ని నిర్మించారు. నాటి నుంచి ఇక్కడ యూనియన్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అయితే, యూనియన్‌కు చెందిన ఇద్దరు విశ్రాంత నాయకులు - అజయ్ కుమార్ మరియు ఎల్ ఆర్ కే రావు - ఈ స్థలంలో సుమారు 210 గజాలను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ ఆస్తి విలువ సుమారు రెండు కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా.







# జీపీలకు రిజర్వేషన్లు ఖరారు

**కూసుమంచి, మహా:** పంచాయతీ స్థానాలకు రిజర్వేషన్లు ఖారారైయ్యాయి. కూసుమంచి మండలంలోని 41 పంచాయతీలకు అధికారులు రిజర్వేషన్లను ప్రకటిం చారు. శనివారం ఖమ్మం ఆర్డీవో కార్యాలయంలో అన్ని పార్టీల నాయకుల సమక్షంలో డ్రా తీస్తూ రిజర్వేషన్లను కేటాయించారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రిజర్వేషన్లను ప్రకటించాలని, 22 శాతం బీసీలకు రిజర్వేషన్ కేటాయించాని నిర్ణయించి శనివారం తెలంగాణ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. గతంలో బీసీలకు 42శాతంతో జీపీలకు రిజర్వేషన్లు కేటాయించగా, హైకోర్టు ఆదేశాల మేరకు ప్రస్తుతం 22 శాతం రిజర్వేషన్ తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో బీసీలకు కేటాయించిన రిజర్వేషన్లను జనరల్ రిజర్వేషన్ గా అధికారులు మార్చడం జరిగింది. దీంతో మండలంలో బీసీ రిజర్వేషన్లు పూర్తిగా తగ్గిపోయాయి. కూసుమంచి మండలంలోని పలు పంచాయతీలకు రిజర్వేషన్లు మారాయి. గత సెప్టెంబర్ నెలలో ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌తో పంచాయతీలకు రిజర్వేన్లు కేటాయించగా, హైకోర్టు ఆ ఎన్నికలను నిలిపివేయడం తో పాటు 50శాతంకు లోబడి రిజర్వేషన్లను ప్రకటించుకోవాలని హైకోర్టు సూచించింది. దీంతో బీసీలకు 22 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శనివారం ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీంతో బీసీలకు 22 శాతంతో మొత్తం 50శాతంకు లోబడి అధికారులు పంచాయతీలకు రిజర్వేషన్లను ప్రకటించారు. దీంతో కూసుమంచి మండలంలోని మొత్తం 41పంచాయతీలకు గాను ఎస్సీలకు -7, ఎస్టీలకు -12, జనరల్-19 స్థానాలను కేటాయించారు. కాగా సెప్టెంబర్ నెలలో ప్రకటించిన రిజర్వేషన్లలో ఎస్సీలకు-7, ఎస్టీలకు-12, బీసీలకు-16, జనరల్ కు- 6 స్థానాలను కేటాయించారు. బీసీలకు 42 శాతం నుంచి 22 శాతంకు పడిపోవడం తో గతంలో బీసీలుగా ఉన్న అగ్రహారం, మునిగేపల్లి, అజ్మీరహీరమాన్ తండా, గంగబండతండా, ధర్మతండా, లాల్ సింగ్ తండా, మంగళతండా, ఈశ్వరమాదారం, జక్కేపల్లి ఎస్సీకాలనీ, నేలపట్ల, గోరిలపాడుతండా, జక్కేపల్లి, ఎర్రగడ్డతండా జీపీలు బీసీ నుంచి జనరల్ గా మారాయి.

### రిజర్వేషన్లు ఇవ్వే

కూసుమంచి మండలంలోని 41 పంచాయతీలకు అధికారులు రిజర్వేషన్లను ప్రకటించారు. అందులో రాజుపేట బజార్, లింగారంతండా, గైగొళ్లపల్లి, భగత్ వీడు, కేశ్వాపురం( ఎస్టీ మహిళా), పాలేరు, రాజుపేట, మల్లాయిగూడెం, గుర్వాయిగూడెం, బోడియాతండా, సంధ్యతండా, కోక్యతండా( ఎస్టీ జనరల్) గా కేటాయించారు. అలాగే కూసుమంచి, నాయకన్ గూడెం(ఎస్సీ మహిళా), జుజ్జులరావుపేట, కిష్టాపురం, ముత్యాలగూడెం, పోచారం(ఎస్సీ జనరల్) కేటాయించారు. కొత్తూరు, చౌటపల్లి(బీసీ జనరల్), మల్లేపల్లి(బీసీ మహిళ)కు కేటాయించారు. చేగొమ్మ, తుర్కగూడెం, ఈశ్వరమాదారం, నేలపట్ల, జక్కేపల్లి, ఎర్రగడ్డతండా, ధర్మతండా, లోక్యతండా, గోరిలపాడుతండా, మంగళితండా( జనరల్), పెరికసింగారం, నర్సింహులగూడెం, జీళ్లచెరువు, అగ్రహారం, మునిగేపల్లి, అజ్మీరహీరమాన్ తండా, గంగబండతండా, లాల్ సింగ్ తండా, జక్కేపల్లి ఎస్సీకాలనీ( జనరల్ మహిళ) రిజర్వేషన్లను కేటాయించారు.

### బీసీలకు తగ్గిన ప్రాధాన్యత

కూసుమంచి మండలంలో మొత్తం 41 పంచాయతీలు ఉండగా, ఎస్సీలకు 7, ఎస్టీలకు 12 కేటాయించారు. ప్రభుత్వం విడుదల చేసిన 22శాతం ప్రకారం చూస్తే బీసీలకు 9 నుంచి 10 స్థానాలు కేటాయించాల్సి ఉంది. కానీ మూడు స్థానాలను మాత్రమే ప్రభుత్వం కేటాయించింది. దీంతో 6 నుంచి 7 స్థానాలను బీసీలు కోల్పోవాల్సి వచ్చింది. ఒక వైపు బీసీలకు పార్టీ నుంచి 42శాతం కేటాయిస్తామని పార్టీ చెబుతుండగా, మరో వైపు రిజర్వేషన్లలో తక్కువ కేటాయింపుపై బీసీలు కొంత అసంత్రుప్తి వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఎప్పుడేపుడా అని ఎదురుచూస్తున్న పంచాయతీ ఎన్నికలకు ముహుర్తం ఖరారు అయ్యే అవకాశం రావడంతో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మహా పత్రిక

# రేజర్ల విద్యార్థుల్లో వ్యవసాయంపై ఆసక్తి పెంపు

## అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలను న్యూ సాంగ్ స్కూల్ విద్యార్థుల సందర్శన







**అశ్వారావుపేట, మహా :** సత్తుపల్లి మండలంలోని రేజర్లకు చెందిన న్యూ సాంగ్ కమ్యూనిటీ స్కూల్ ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల 78 మంది విద్యార్థులు, పది మంది అధ్యాపకులతో కలిసి అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలను సందర్శించారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు పంటల సాగు విధానాలు, బిందు-తుంపర్ల సేద్యం, పెరటి తోటల నిర్వహణ, సేంద్రీయ పద్ధతులు, ఇంకుడు గుంతలు, పుట్టగొడుగుల పెంపకం, కంపోస్టింగ్ రకాలపై అవగాహన కల్పించారు. తరువాత విద్యార్థులు కళాశాలలోని పరిశోధనశాలలు, ప్రయోగశాలలను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పంటల పరిశోధనల గురించి విపులంగా తెలుసుకున్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జే. హేమంత్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వ్యవసాయంపై ఆసక్తి పెంపొందించుకొని భవిష్యత్తులో వ్యవసాయ శాస్త్రవేత్తలుగా ఎదగాలి అని సూచించారు. కార్యక్రమాన్ని కళాశాల ఆచార్యులు డాక్టర్ నీలిమ, డాక్టర్ దీపక్ రెడ్డి, డాక్టర్ శ్రావిక, డాక్టర్ దుర్గ సమన్వయం చేశారు.

# ఖమ్మంపై భట్టి మార్క్

**ఖమ్మం బ్యూరో, మహా:** కాంగ్రెస్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది! 2028 సార్వత్రిక ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని, పార్టీ అధిష్ఠానం రాష్ట్రంలోని 30 జిల్లాలకు కొత్త డీసీసీ అధ్యక్షులను నియమించడం ద్వారా సంచలనాత్మక సంస్థాగత ప్రక్షాళనకు తెరతీసింది. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ విడుదల చేసిన ఈ జాబితాలో, యువత, బీసీ వర్గాలు, మహిళలకు అసాధారణ ప్రాధాన్యం ఇవ్వడం కాంగ్రెస్ సరికొత్త వ్యూహాన్ని ప్రతిబింబిస్తోంది. ముఖ్యంగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సొంత జిల్లా అయిన ఖమ్మంపై ప్రత్యేక దృష్టి సారించిన అధిష్ఠానం, జిల్లా పగ్గాలను నూతి సత్యనారాయణ గౌడ్‌కు అప్పగించింది. బీసీ వర్గానికి చెందిన నమ్మకస్తుడైన నాయకుడిని నియమించడం ద్వారా, అంతర్గత వర్గాలను ఏకం చేసి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న అపారమైన తొమ్మిది అసెంబ్లీ స్థానాల బలాన్ని 2028 ఎన్నికల కోసం పటిష్ఠం చేయాలని పార్టీ గట్టి సంకల్పంతో ఉన్నట్లు ఈ నియామకాలు స్పష్టం చేస్తున్నాయి. ఉప ముఖ్యమంత్రి జిల్లా 30 జిల్లాల నియామకాలలో అత్యంత చర్చనీయాంశంగా మారింది ఖమ్మం జిల్లా. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సొంత జిల్లా కావడంతో అధిష్ఠానం ఖమ్మాన్ని ప్రత్యేకంగా పరిగణించింది. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ నియామకం రాజకీయంగా బలమైన సందేశాన్నిచ్చింది. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్‌తో అనుబంధం ఉన్న బీసీ వర్గానికి చెందిన ఆయన కుటుంబ నేపథ్యం ఈ అవకాశాన్ని మరింత హైలైట్ చేస్తోంది. భట్టి విక్రమార్కకు అత్యంత నమ్మకస్తుడిగా పేరున్న సత్యనారాయణ గౌడ్ నియామకం, జిల్లాలో పార్టీ పటిష్ఠ సమీకరణకు దోహదపడు తుందని, అలాగే అంతర్గత విభేదాలను సమతుల్యం చేసే ప్రయత్నమని పరిశీలకులు భావిస్తున్నారు. మరో ముఖ్యమైన నియామకం .. ఖమ్మం కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నాగండ్ల దీపక్ చౌదరి. ఈ నియామకం భట్టి విక్రమార్క, రేణుకా చౌదరి మధ్య రాజకీయ సమీకరణలను మరింత బలోపేతం చేసినట్లు కనిపిస్తోంది. ఖమ్మం మున్సిపల్ స్థాయిలో కాంగ్రెస్ కార్యకలాపాలను పునర్వ్యవస్థీ కరించడానికి దీపక్ చౌదరి నియామకం కీలకమైనదిగా భావిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలిగా తోట దేవి ప్రసన్న నియామకం తెలంగాణ కాంగ్రెస్‌లో మహిళా శక్తి పెరుగుతున్నదనే ధోరణికి నిదర్శనం. యువతను నాయకత్వ స్థానాలకు తీసుకువచ్చి, క్షేత్రస్థాయిలో పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇవ్వాలనేది ప్రధాన లక్ష్యం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ అపార బలం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అపారమైన బలం సంపాదించింది. మొత్తం పది అసెంబ్లీ స్థానాల్లో తొమ్మిది స్థానాలు కాంగ్రెస్ గెలుచుకోవడం, పార్టీ జిల్లాలో ఎంత బలంగా పాతుకుపోయిందో స్పష్టంగా తెలియజేస్తోంది. భద్రాచలం ఎమ్మెల్యే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరడం కూడా జిల్లా కాంగ్రెస్ బలాన్ని మరింత పెంచింది. కొత్తగూడెం ప్రాంతంలో సీపీఐతో కాంగ్రెస్‌కు ఉన్న బలమైన పొత్తు కూడా వివిధ వర్గాల మద్దతును సమీకరించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇంతటి బలానికి నిదర్శనంగా రాష్ట్ర కేబినెట్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు మూడు కీలకమంత్రి పదవులు దక్కాయి. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఉమ్మడి జిల్లా నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ పాత్ర మరింత కీలకంగా మారింది. నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్య అనుచరుడిగా, కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలుగా నియమించబడిన తోట దేవి ప్రసన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరురాలిగా, ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించబడిన నాగండ్ల దీపక్ చౌదరి సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా, సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. ఖమ్మం కాంగ్రెస్‌లో గత కొంతకాలంగా నాయకత్వం మూడు వర్గాలుగా విడిపోయిన పరిస్థితి ఉంది. ఈ విభేదాలను తొలగించి, నాయకులందరినీ ఏకతాటిపైకి తీసుకురావడం నూతి సత్యనారాయణ ముందున్న ప్రధాన పరీక్ష. ఆయన సమన్వయశక్తి, వ్యవహారదక్షత, భట్టి విక్రమార్కతో ఉన్న సాన్నిహిత్యం జిల్లాలో శాంతి – సమన్వయ వాతావరణం ఏర్పడేందుకు తోడ్పడగలదని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కీలకమైనవి.